క్లుప్తంగా

మహిళలకు అండగా 'సఖి'

హన్మకొండ చౌరస్తా: బాధిత మహిళలు, బాలికలకు సఖి వన్‌స్టాప్ కేంద్రం అండగా ఉంటుందని సెంటర్ కేస్ వర్కర్ వినీల, హరిత భరోసా కల్పించారు. హనుమకొండ కొత్తూరులోని కమ్యూనిటీ హాల్‌లో సఖి కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వరకట్న, లైంగిక వేధింపులకు గురవుతున్న మహిళలు సఖి సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహాయం కోసం 0870 – 2452112 లేదా టోల్ ఫ్రీ నంబర్ 181 ఫోన్ చేయాలని సూచించారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ ఆర్‌ఈసీ తండాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలను కార్పొరేటర్ ఎలకంటి రాములు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో మృతి చెందిన హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన పులి సమ్మక్క కుటుంబాన్ని ఎంపీటీసీ బండారి రజిత బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బండారి చేరాలు, హేమంత్, జంపాల శ్రీనివాస్, నారాయణ, రాజయ్య, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు



హన్మకొండ చౌరస్తా: హనుమకొండ కేయూ బైపాస్‌రోడ్డు రెడ్డికాలనీలోని అతిథి మనో వికాస కేంద్రంలో ముడిదే కృష్ణ – రచన దంపతుల కూతురు క్రితికవర్మ 4వ జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన పండ్లు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగ పిల్లలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు సుజాత, మద్ది రమేష్‌బాబు, రమాదేవి, రమణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదానం

హసన్‌పర్తి: భీమారంలోని లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని జక్కుల సమ్మయ్య, జక్కుల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఎర్రగట్టు దేవస్థాన మాజీ ధర్మకర్త జక్కుల రాధాకిషన్ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, స్థానికులు సురేందర్, తోట రమేష్, పల్లపు రవికుమార్, ఆశ్రమ నిర్వాహకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

లలితాదేవికి ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్: ఆషాఢ మాసం సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలోని లలితాదేవి అమ్మవారికి ఆలయ పూజారి వెంకటేశ్వర చార్యుల ఆధ్వర్యంలో అభిషేకం, అర్చనలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మంచాల కృష్ణమూర్తి, శ్రీరాం రాజేష్, ఆడెపు శ్యాసుందర్, రావికంటి అశోక్, శైలజ, ఓరగంటి విమల, మంచాల రాణి పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మ కల్యాణం

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి గ్రామ శివారులోని ఎల్లమ్మ, కంఠమహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. జమదగ్ని మహాముని, రేణుకాఎల్లమ్మ కల్యాణ వేడుకలను ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు శంకర్‌శర్మ కనులపండువగా జరిపించారు.

ఏఐఎస్‌బీ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

హసన్‌పర్తి: అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) 73వ వార్షికోత్సవ వేడుకల వాల్ పోస్టర్లను హసన్‌పర్తిలోని ప్రభుత్వ జూనియర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బీ జిల్లా కన్వీనర్ రోహిత్ మాట్లాడుతూ ఈనెల 25న వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, పవన్, రాము, నవీన్, సుధీర్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ మినీ పార్కు పరిశీలన

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ విజయనగర్ కాలనీలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన చిల్డ్రన్స్ మినీ పార్కు అభివృద్ధి పనులను కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ బుధవారం పరిశీలించారు. మున్సిపల్, కూడా ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో వృథాగా వదిలేసిన పలు వస్తువులను ఉపయోగిస్తూ పార్కును చూడచక్కని రీతిలో కార్మికులు అందంగా తయారు చేస్తున్నారు. పిల్లలు ఆడుకునేలా అనేక ఆట వస్తువులను ఏర్పాటు చేస్తున్నారు. టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలీ, సత్యవరపు మధుకర్, లక్కిసింగ్ పాల్గొన్నారు.

నియామకం

హన్మకొండ అర్బన్: బీజేపీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా పుప్పాల రజనీకాంత్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పీటీసీలో యోగా ముద్రలో ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, సిబ్బంది



కేయూలో యోగా గురువు మొగిలయ్యను సన్మానిస్తున్న రిజిస్ట్రార్, తదితరులు



నిట్‌లో యోగాసనాలు వేస్తున్న ప్రొఫెసర్లు, విద్యార్థులు



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నగరవ్యాప్తంగా బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు యోగా గురువుల ఆధ్వర్యంలో పలువురు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ నిత్యం యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు.

\- సాక్షి నెట్‌వర్క్



హసన్‌పర్తి ఉన్నత శ్రేణి ఆస్పత్రిలో పాల్గొన్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు



వరంగల్ ఎల్బీనగర్‌లోని లక్ష్మీగణపతి దేవాలయ ప్రాంగణంలో..



యోగా ఆసనాలు వేస్తున్న బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, తదితరులు



పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ చంద్రమౌళి



కాజీపేట రైల్వే స్టేడియంలో రైల్వే ఇన్‌స్టిట్యూట్ సభ్యులు, స్కౌట్ అండ్ గైడ్స్



కాజీపేట వడ్డెపల్లి ట్యాంక్ బండ్‌పై యోగా సాధన చేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



రాంపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో యోగా చేస్తున్న పిల్లలు, వారి తల్లిదండ్రులు



ఖిలా వరంగల్: రాతికోటపై యోగా చేస్తున్న బీజేపీ నాయకులు



యోగా గురువు పోశాల శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న వికాస తరంగిణి ప్రతినిధులు



కరీమాబాద్: తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



యోగా దినోత్సవంలో ఆసనాలు వేస్తున్న కాశిబుగ్గ ఎల్బీనగర్‌లోని శ్రీచైతన్య విద్యార్థులు



వరంగల్ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో యోగా గురువును సత్కరిస్తున్న వాసవి క్లబ్ ప్రతినిధులు



హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



కరీమాబాద్: కేవీ పాఠశాలలో యోగా ఆకారంలో విద్యార్థులు



హసన్‌పర్తి: సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌లో యోగా ఆసనాలు వేస్తున్న సిబ్బంది

కబ్జాపై ఆరోపణలు సరికాదు



మాట్లాడుతున్న జక్కుల వెంకటేశ్వర్లు

హసన్‌పర్తి: శ్యామల చెరువు శిఖం కబ్జా చేశారని తనపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరికునేది లేదని మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు హెచ్చరించారు. భీమారంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్యామల చెరువు శిఖం హద్దులు నిర్ధారించాలని తనే స్వయంగా కలెక్టర్, కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు గుర్తుచేశారు. చెరువు శిఖం భూములను మాజీ కార్పొరేటర్ కబ్జా చేసినట్లు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆరోపణలను వెంకటేశ్వర్లు ఖండించారు. చెరువు శిఖం 30 ఎకరాలు, ఎఫ్‌టీఎల్ 37 ఎకరాలు ఉందని, శిఖం మాత్రం కబ్జా కాలేదన్నారు. కొండేటి శ్రీధర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నుంచి పెన్షన్ల వరకు అవినీతి జరిగిందని ఆరోపించారు. సమావేశంలో దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్, మాజీ చైర్మన్ ముచ్చ వెంకటస్వామి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రాయకంటి సురేష్, గాజుల గోవర్ధన్, దేవస్థాన మాజీ ధర్మకర్త సంగాల చిన్న, నాయకులు రమేష్, చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

కాశోజీ సెంటర్ : విదేశీ ఉద్యోగాల నియామకాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎస్.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ద్వారా రిజిస్టర్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ వివిధ దేశాల్లో నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది ఉద్యోగ నియామకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, యూఎస్, యూకే, కెనడా వంటి దేశాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ సమోదిత ఏజెన్సీలతో టామ్‌కామ్ భాగస్వామ్యం కలిగి ఉందని తెలిపారు.నర్సింగ్ పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 25లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 63022 92450, 78935 66493 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

హెచ్‌ఎం నాగేశ్వరరావుకు సన్మానం

కాశోజీ సెంటర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన బోధనోపకరణాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. కృత్యధార బోధన చేస్తూ పాఠశాల అభివృద్ధి కృషిచేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఆరెపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.నాగేశ్వరరావును జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తించారు. ఈ సందర్భంగా ఆయనను కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ప్రశంసపత్రం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా గౌస్‌పాషా



హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం సిద్ధాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎండీ.గౌస్‌పాషా.. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి నగరంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖుల నుంచి ప్రశంస పత్రం అందుకున్నారు.

జయశంకర్ సేవలు ప్రశంసనీయం



హన్మకొండ అర్బన్: నివాళులర్పిస్తున్న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు



విద్యారణ్యపురి: జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

హన్మకొండ అర్బన్: తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు ప్రశంసనీయమని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కొనియాడారు. కలెక్టరేట్‌లో జయశంకర్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సర్వర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి గోవర్దన్, గౌరవ అధ్యక్షుడు నర్సయ్య, కోశాధికారి మల్లికార్జున్, గౌరవ సభ్యులు పోశెట్టి సతీష్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఆశయాలను కొనసాగించాలి

విద్యారణ్యపురి: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపునిచ్చారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఏకశిల పార్కులోని ఆయన విగ్రహానికి టీపీటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా భోగేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా మరో సామాజిక ఉద్యమం చేపట్టాల్సి ఉందని గుర్తుచేశారు. జయశంకర్ ఉద్యమ స్ఫూర్తితో ఫెడరేషన్ ముందుకు వెళ్తుందని వివరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు వేల్పుల రవీందర్, నాయకులు బైరి స్వామి, బాసరి శ్రీనివాస్‌రావు, సారయ్య, రాధాకృష్ణ, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్‌కు ఘన నివాళి

వరంగల్ లీగల్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కోర్టులోని అంబేడ్కర్ న్యూబార్ హాల్‌లో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలుకుర్తి ఆనంద్‌మోహన్, జనరల్ సెక్రటరీ పసుల యాకస్వామి, ఈసీ మెంబర్లు కొంగర పూర్ణచందర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

టీఎస్‌ఎస్పీ బెటాలియన్‌లో..

మామునూరు: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దామని సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం కార్యదర్శి ఇనుగాల జోగిరెడ్డి పిలుపునిచ్చారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్‌ఎస్పీ నాలుగో బెటాలియన్ సమీపంలో టీఎస్‌ఎస్పీ రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం, సీనియర్ సిటిజన్ సంయుక్త ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కత్తి సమ్మయ్యగౌడ్, గంగిరి జయేందర్‌రెడ్డి, మధుసుదన్‌గౌడ్, మల్లికార్జున్‌రావు, లక్ష్మినర్సయ్య, అభిస్ యొద్దీన్, మహ్మద్ సర్వర్ ఉస్సేన్, సారంగపాణి, గోవర్ధన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు



మామునూరు: నివాళులర్పిస్తున్న నాయకులు

వైభవంగా ఆధ్యాత్మిక దినోత్సవం



సుబేదారిలోని బడే మసీదులో నిర్వహించిన నమాజ్, ప్రత్యేక ప్రార్థనల్లో వినయ్‌భాస్కర్



సీబీసీలో ప్రార్థన చేస్తున్న మేయర్ సుధారాణి



మెట్టుగుట్ట ఆలయంలో ఎమ్మెల్యే రమేష్, తదితరులు

హన్మకొండ కల్చరల్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. నగరంలోని పలు దేవాలయాలు, చర్చిలు, మసీదులను శోభాయమానంగా అలంకరించారు. భద్రకాళి దేవాలయంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రైతు రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, టూరిజం అధికారి శివాజీ, డీఆర్డీఓ శ్రీనివాస్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సర్వమతాలకు సమ ప్రాధాన్యం

మడికొండ: రాష్ట్రంలో సర్వ మతాలకు సీఎం కేసీఆర్ సమ ప్రాధాన్యం ఇస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మడికొండలో మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలోని గర్భగుడిలో ఎమ్మెల్యే బుధవారం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, విష్ణువర్ధనచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో 45, 46, 64వ డివిజన్ల కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, మునిగాల సరోజన, ఆవాల రాధిక రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కంకణాల సంపత్‌రెడ్డి, నాయకులు దివ్య, రాజునాయక్, బొల్లికొండ వినోద్, దువ్వ శ్రీకాంత్, రవీందర్, వల్లెపు ఉపేందర్, వెన్నమల్ల రమేష్, మాచర్ల శేఖర్, పోలెపల్లి రాంమూర్తి, కాశేశ్వరపు రాజేందర్, వస్కుల దేవేందర్, నర్సయ్య, నర్ర రమేష్, అరూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సీబీసీలో మేయర్ ప్రార్థనలు

కాశిబుగ్గ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా క్రిస్టియన్‌కాలనీలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చి (సీబీసీ)లో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, చర్చి పాస్టర్ జగ్జీవన్ బాబ్జీ, చర్చి కమిటీ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉర్సు దర్గాలో..

కరీమాబాద్: ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఉర్సు హజ్రత్ మాషుఖ్ రబ్బానీ దర్గాలో మతపెద్దలతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పీఠాధిపతి నవీద్‌బాబా, ఉబేద్‌బాబా, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, మహమ్మద్ ఫుర్ఖాన్, విజయ్, జబ్బార్, సందీప్, జిల్లా మైనారిటీ అధికారి విక్రమ్ పాల్గొన్నారు.



వేయిస్తంభాల దేవాలయంలో ఆధ్యాత్మిక ఉత్సవంలో చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, తదితరులు

మౌలిక వసతులు కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆలువాల నరేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలో డీఈఓ ఎండీ.అబ్దుల్‌హైకి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని సూచించారు. విద్యార్థులందరికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అందించాలని కోరారు. అలాగే, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని పేర్కొన్నారు.